## పనిచేస్తున్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

- జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణాసుధాకర్‌రెడ్డి



చిన్నచింతకుంటలో ప్రచారం చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణాసుధాకర్‌రెడ్డి

దేవరకద్ర(చిన్న చింతకుంట) , నవంబర్ 24: రాష్ట్రంలోని అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్న సీఎం కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరో సారి ఆశీర్వదించాలని జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణాసుధాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆమె చిన్న చింతకుంట మండల కేంద్రంలోని జామియా మసీదు వద్ద ముస్లింలను కలిసి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి చేసిన అభివృద్ధి పనులను వివరించి కారుగుర్తుకు ఓటు వేయాలని కోరారు. దేశంలో ఏరాష్ట్రంలో లేని సంక్షేమపథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. గత పాలకులు ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజల దగ్గరకొచ్చి ఓట్ల పబ్బం గడుపుకొని తిరిగి గ్రామాల వైపే చూడరన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు మాయమాటలు చెప్పి ఓట్లు దండుకోవడం వాళ్లకు అలవాటేనన్నారు. అలాం టివారి మాటలు నమ్మకుండా అందరి సంక్షేమానికి పాటుపడే బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ హర్షవర్ధన్‌రెడ్డి, కురుమూర్తి ఆలయ కమిటీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, నాయకులు యాకోబ్, ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ సర్కారుకు అండగా ఉండాలి

- ఎమ్మెల్యే ఆల సతీమణి మంజుల

కొత్తకోట, నవంబర్24: అన్నివర్గాల సంక్షేమానికి పాటు పడుతున్న ముఖ్య మంత్రి కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ అండగా ఉండాలని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సతీమణి ఆల మంజుల అన్నారు. శుక్రవారం ఆమె స్థానిక నాయకులతో కలిసి బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిపెస్టోను వివరిస్తూ పట్టణంలోని 7,8 వార్డుల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కారుగుర్తుకు ఓటేసి నియోజక వర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అలాగే పాలెం, అమడబాకుల, రామకృష్ణాపురం గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ సుకేశిని, ఎంపీపీ గుంతమౌనిక, వైస్ ఎంపీపీ వడ్డె శ్రీనివాసులు, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, కౌన్సిలర్లు సంధ్య, పద్మ, కొండారెడ్డి, రాములుయాదవ్, రామ్మోహన్‌రెడ్డి, ఖాజమైనుద్దిన్, నాగన్నసాగర్, తిరుపతయ్య, యాదగిరియాదవ్, రామకృష్ణారెడ్డి, మోహన్‌కుమార్, భాస్కర్, బాలకృష్ణారెడ్డి, వహిద్, సుభాష్,ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.



కొత్తకోటలో ప్రచారం చేస్తున్న ఆల మంజుల

## బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు



బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు

భూత్పూర్,నవంబర్24: మండలంలోని తాటికొండ గ్రామంలో మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ నాయకుడు తూం శ్రీధర్ ఆధ్వర్యంలో శుక్రవారం 40మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఆయన గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్త ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గెలుపు కోసం సైనికుల్లా పనిచేయాలని కోరారు. పార్టీలో చేరిన వారందరూ పాత నాయకులతో కలిసి పనిచేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ సాయికుమార్, ఎంపీటీసీ సాయిలు, కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎగిరేది గులాబీ జెండానే

- ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి
- డీడీలు కట్టిన ప్రతి ఒక్కరికీ గొర్రెలు ఇప్పించే బాధ్యత నాదే
- బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

మూసాపేట(అడ్డాకుల), నవంబర్ 24 : దేవరకద్ర గడ్డపై మూడో సారి కూడా గులాబీ జెండానే ఎగురుతుందని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం నుంచి రాత్రి వరకు అడ్డాకుల మండలం కందూరు, సుంకరామయ్యపల్లి, పొన్నకల్, రాచాల గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 55 యేండ్లు పాలించి ఏం చేయకపోయినా పదేండ్లలో సబండవర్గాలను అభివృద్ధి చేస్తున్న సీఎం కేసీఆర్, నన్ను తిడుతూ మాటల గారడీ చేస్తూన్నారని, వారి మాటలను నమ్మి మోసపోవద్దన్నారు. కాంగ్రెస్ నాయకులు ఉత్తం కుమార్‌రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతుబంధు, రైతురుణ మాఫీ, సబ్సిడీ గొర్రెలు ఇవొద్దని ఈసీకి ఫిర్యాదు చేయడంతో నిలిచి పోయాయన్నారు. దేవరకద్ర నియోజకవర్గంలో డీడీలు కట్టిన ప్రతి ఒక్కరికీ సబ్సిడి గొర్రెలు ఇప్పించే బాధ్యత నాదేనన్నారు. గత ఎన్నికల్లో దేవరకద్ర నియోజకవర్గంలోనే అత్యధికంగా 1200 మెజార్టీ ఇచ్చి ప్రథ మ స్థానంలో కందూరు గ్రామస్తులు నిలిచారని, మరో సారి ఆమెజార్టీ తగ్గకుండా బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. నాడు వలసలు పోయేటోళ్లం మనం. స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన అభివృద్ధితో వలసలు ఆగి మన ప్రాంతానికే వలసలోస్తున్నారంటే మనం బాగుపడ్డట్టా కాదా ప్రజలే ఆలోచించాలన్నారు. అందుకు మేం ప్రతి గ్రామంలో చేసిన అభివృద్ధిని లెక్కలతో సహా చెప్తున్నామన్నారు. కాంగ్రెస్ నాయకులు ఎలాగైనా సరే ఓట్లు వేయించుకోవాలనే కుట్రతో తప్పు డు ప్రచారం చేస్తున్నారే తప్ప వారు ఎలాంటి గ్యారెంటీలు అమలు చేయలేరన్నారు. అందుకు నిదర్శనం కర్ణాటకలో 3 నెలలకే ఆరు గ్యారెంటీలను ఎత్తేసినట్లు చెప్పారు. మీరు వేసే ప్రతి ఓటు ఐదేండ్ల భవిషత్తు ఉంటుంది. కావున ప్రతి ఒక్కరూ గతాన్ని గుర్తు చేసుకోని ఏది మంచి ఏది చెడో గుర్తించిన తర్వాత ఓటువేయాలని కోరారు. అంతకు ముందు మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్, మాజీ జడ్పీటీసీలు కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్, బాలమణెమ్మతో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు మాట్లాతూ దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి చేసిన అభివృద్ధిని వివరిస్తూ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అదే విధంగా వివిధ పార్టీల కు చెందిన కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. వారికి ఎమ్మెల్యే ఆల గులాబీ కుండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అడ్డాకుల మండలం కందూరులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

### అభివృద్ధికి ఆకర్షితులై ..

మదనాపురం, నవంబర్ 24 : రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కొన్నూరు గ్రా మానికి చెందిన రఫిక్, అజ్జు, కాకిరాము, నందిమల్ల శివ, వెంకటేష్, వాకిటి కురుమన్న, తరుణ్, రాజు, శివతేజ, ప్రవీణ్, శంకర్, చంద్రశేఖర్, భరత్, మహేశ్, భీంరాజు, కాశితో పాటు 100 మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్, దేవరకద్ర నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు జయంతి, మాజీ జెడ్పీటీసీ బాలమనెమ్మ, ఎంపీటీసీ శరత్‌రెడ్డి, సర్పంచ్ జగన్, గ్రామాధ్యక్షుడు అచ్యుతరెడ్డి, మహేశ్, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



ఎమ్మెల్యే ఆల సమక్షంలో బీఆర్ఎస్ లో చేరిన మదనాపురం మండలం కొన్నూరు గ్రామ యువకులు

## బీఆర్ఎస్ నాయకుల విస్తృత ప్రచారం

దేవరకద్ర, నవంబర్ 24: సీఎం కేసీఆర్ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమపథకాలు దేశానికే ఆదర్శమని గోపన్‌పల్లి సర్పంచ్ కోట్ల రజితాభాస్కర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆమె స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధిని గడప గడపకు వివరించి కారు గుర్తుకు ఓటేసీ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ నా యకులు కోట్ల విజయ భాస్కర్‌రెడ్డి, శ్రీనివాసులు, దశరథ, ఉప్పరి బాబు, వనం ఆంజనేయులు, కాటం నరేందర్ రెడ్డి, తమ్మలి రవి, మహేశ్‌రెడ్డి, నక్క వెం కట్రాములు, తిమ్మరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలోని జామేమసీద్ దగ్గర ఉన్న దర్గాలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జెట్టి నర్సింహారెడ్డి ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. అనంతరం ముస్లిం మతపెద్దలతో మాట్లాడుతూ ఆల వెంకటేశ్వర్ రెడ్డికు మరో సారి ఆవకాశం ఇస్తే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బాలరాజు, నాయకులు మాజీ ఎం పీటీసీ ఉస్కిల వెంకట్రాములు, కొండా భాస్కరెడ్డి, యు గేందర్ రెడ్డి,కృష్ణరెడ్డి, మైనార్టీ నాయకులు సయ్యద్ జక్కి, సయ్యద్ షరిఫ్, మజరోద్దిన్, ఖాజా, ఖదీర్, ఎక్బల్ ఉన్నారు.

### అడ్డాకుల మండలంలో..

మూసాపేట(అడ్డాకుల), నవంబర్ 24 : మండలంలోని రాచాల గ్రామంలో వైస్ ఎంపీపీ రాచాల రాధిక అ, గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు గౌని చెన్నారెడ్డి, రవీందర్‌రెడ్డితో పాటు గ్రామ నాయకులు ఇంటింటి ప్రచారం చేస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

### భూత్పూర్ మండలంలో..

భూత్పూర్, నవంబర్ 24: మండలంలోని తాటి కొండ గ్రామంలో మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ మండల నాయకుడు తూం శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఆలకు మద్దతుగా ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి, మున్సిపాలిటీ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, సింగిల్‌విండో చైర్మన్ అశోక్‌రెడ్డి రైతుబంధు మండల అధ్యక్షుడు నర్సింహాగౌడ్, ముడా డైరెక్టర్లు చంద్రశేఖర్‌గౌడ్, సాయిలు, కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచులు సత్తూర్ నారాయణగౌడ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### కౌకుంట్లలో..

దేవరకద్ర రూరల్ (చిన్న చింతకుంట), నవంబర్ 24: కౌకుంట్ల, చిన్న చింతకుంట మండల కేంద్రాలతో పాటు పలు గ్రామాల్లో శుక్రవారం కారు గుర్తుకు ఓటు వేసి ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని మండల బీఆర్ఎస్ కార్యకర్తలతో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి దేవరకద్ర నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన పనులు, సంక్షేమ పథకాలు గురించి, అలాగే ఎన్నికల మ్యాఫెస్టోను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## గులాబీ పార్టీలో చేరిక

మూసాపేట(అడ్డాకుల), నవంబర్ 24 : బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధికి ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు అడ్డాకుల జెడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్‌రెడ్డి అన్నారు. అడ్డాకుల మండలంలోని కన్మనూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏ.వెంకట్ స్వామి సాగర్, కృష్ణయ్య సాగర్, రమేశ్ సాగర్‌లతో పాటు వారి కుటుంబ సభ్యులు, వారి వర్గం వారు జెడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖఖ్‌రెడ్డి ఆధ్వర్యలలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఆయన గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆనంరతం ఆయన స్థానిక నాయకులతో పాటు కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రాఘవేంద్ర, రాజవర్ధన్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, శ్రీనివాసులు, పాపన్న, జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

దేవరకద్ర రూరల్,(చిన్నచింతకుంట) నవంబర్ 24: చిన్న చింతకుంట మండలం అమ్మాపూర్ గ్రామ సమీపంలోని కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం అర్చకులు స్వామి వారికి నిత్య పూజలు నిర్వహించారు. వివిద ప్రాంతాలనుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.